# అంజన్నకు నీరాజనం

- భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు
- ఉదయం నుంచే ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- జైహనుమాన్ నినాదాలతో మార్మోగిన పట్టణాలు, పల్లెలు









రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



కీసరలో శోభాయాత్ర సందర్భంగా భక్తుల కోలాహలం



భాగ్యనగరంలో శోభాయాత్ర దృశ్యాలు



3

హనుమాన్ జయంతి ఉత్సవాలు హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, వికారాబాద్ జిల్లాల వ్యాప్తంగా భక్తిశ్రద్ధల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. గురువారం ఉదయం నుంచే అంజనేయస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తుల కోసం వివిధ ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, ఉరేగింపులు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా పలుచోట్ల సాయంత్రం వేళల్లో శోభాయాత్రలు నిర్వహించారు. జై హనుమాన్, జై శ్రీరామ్ అనే నినాదాలతో హనుమాన్ ఆలయాలు మారుమోగాయి. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు బారులుతీరారు.

స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తూ పునీతులయ్యారు. ఉదయం నుంచే భక్తులు అంజన్న ఆలయాలకు బారులు తీరి పూజలు చేశారు.

తెల్లవారుజాము నుంచే అభిషేకాలు, అలంకరణలు, అర్చనలు నిర్వహించారు.

భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.



ఆమనగల్లులో భూభారతి పోర్టల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పొంగులేటి

## ఇక దొంగ పాసుబుక్కులకు చెక్

### భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### భూభారతి పైలెట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి

**ఆమనగల్లు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి పోర్టల్ చట్టాన్ని తీసుకువస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వ కాలంలో అమలైన ధరణి పోర్టల్ వల్ల రైతులు, భూస్వాములు ఎదుర్కొన్న దీర్ఘకాలిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వాటిని పునరావృతం కాకుండా ఇంటిగ్రేటెడ్ ల్యాండ్ రికార్డ్స్ వ్యవస్థను రూపొందించినట్లు ఆయన తెలిపారు. గురువారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి మంత్రి ఈ పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భూభారతి ద్వారా ప్రతి రైతుకు భూ భద్రత లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కొత్తగా రానున్న పాసుబుక్కులలోనే భూమి యొక్క హద్దులు, కొలతలతో కూడిన మ్యాపులు ఉంటాయని, దీనివల్ల భవిష్యత్తులో వివాదాలకు తావుండదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సర్వేయర్ల కొరత లేకుండా 6వేల మంది లైసెన్సుడు సర్వేయర్లను, అలాగే 10,572 మంది విఆర్ఏలను నియమించినట్లు వెల్లడించారు. మూడు శాఖలను ఒకే వేదిక మీదికి తీసుకురావడం ద్వారా రిజిస్ట్రేషన్ మరియు భూమార్పిడి ప్రక్రియ మరింత సులభతరం అవుతుందని, ఇకపై దొంగ పాసుబుక్కులకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు.

**సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు**

ప్రజాపాలన పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ అడ్డంకులు సృష్టిస్తోందని మంత్రి విమర్శించారు. ఎన్నికల హామీలన్నింటినీ ప్రభుత్వం క్రమంగా నెరవేరుస్తోందని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక మూడు, నాలుగు విడతల్లో కొనసాగుతుందని ప్రకటించారు. కల్వకుర్తి నియోజకవర్గానికి రెండో విడతలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి కోరగా, మంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సెక్రటరీ లోకేష్, జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డి మరియు ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# గ్రామ సభలు రసాభాస

### రాజకీయ వేదికగా ప్రగతి ప్రణాళిక - ప్రజాపాలనలో విమర్శల రచ్చ

### ప్రజాసమస్యలు పక్కదారి!

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లాలో రాజకీయ ఆధిపత్య పోరుకు వేదికగా మారుతోంది. గ్రామాల్లో, పట్టణాల్లో నెలకొన్న మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా వంటి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 99 రోజుల కార్యాచరణను ప్రభుత్వం అమలు చేస్తోంది. అయితే, ప్రజల గోడు వినాల్సిన నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ కాలక్షేపం చేస్తుండటంపై సర్వత్రా అసహనం వ్యక్తమవుతోంది. గురువారం జిల్లావ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించినప్పటికీ, పలుచోట్ల నాయకుల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్నాయి. మోమిన్‌పేటలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, తాండూరులో ఎమ్మెల్యే బీ. మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమాల్లో పాల్గొనగా, పలు వార్డుల్లో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపించింది. ప్రధానంగా పెద్దేముల్ మండలం గాజీపూర్, తాండూరు పట్టణంలోని పలు వార్డుల్లో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య నువ్వానేనా అనే రీతిలో మాటల యుద్ధం సాగింది.



గాజీపూర్ గ్రామ సభలో ఆగ్రహంతో ఉన్న గ్రామస్థులను సముదాయిస్తున్న పోలీసులు

#### అధికారులపై ప్రజాగ్రహం

**పెద్దేముల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. ప్రజాపాలన పేరుతో ప్రభుత్వం సంబరాలు చేస్తోందే తప్ప, క్షేత్రస్థాయిలో లబ్ధిదారులకు ఒరిగిందేమీ లేదని ప్రజలు అధికారులపై మండిపడ్డారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో యంత్రాంగం పూర్తిగా విఫలమైందని గ్రామస్థులు ఆరోపించారు.

**అర్జీలు ఇచ్చినా ఫలితం శూన్యమేనా!**

ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, మహిళలకు ఇచ్చే రూ. 2,500 నగదు, ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ వంటి పథకాల కోసం ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేదని ప్రజలు వాపోయారు.



గ్రామ సభలో సర్పంచి అమృతమ్మకు వినతిపత్రం ఇస్తున్న మహిళలు

**బెల్ట్‌షాపులు నిషేధించాలని మహిళలు డిమాండ్**

**కోట్‌పల్లి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో ప్రజా పాలన... ప్రగతి ప్రణాళికలో భాగంగా గరువారం గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ బైండ్ల అమృతమ్మ నారాయణ నేతృత్వంలో గ్రామ సమస్యలపై చర్చించారు. గ్రామంలో బెల్ట్‌షాపులు నిషేధించాలని పలువురు మహిళలు సర్పంచ్‌కు ఫిర్యాదు చేశారు.

# ఫ్యూచర్ ఆశలు రెక్కలు విప్పాలి



ఫ్యూచర్ సిటీ పనులు తనిఖీ చేస్తున్న సీఎం రేవంత్

- ప్రపంచ పటంలో భాగ్యనగరం ముద్ర
- ఫ్యూచర్ సిటీ పనులపై ముఖ్యమంత్రి సమీక్ష
- వేగం, నాణ్యత ఉండాల్సిందే!
- నిర్మాణ పురోగతి పరిశీలన
- స్కిల్స్ యూనివర్సిటీపై దృష్టి

**రంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రంగారెడ్డి జిల్లా పరిధిలో శరవేగంగా విస్తరిస్తున్న ఈ నగర నిర్మాణ పనులను చూసి, అధికారులకు కీలక దిశానిర్దేశం చేశారు.

ముఖ్యంగా ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవన సముదాయాల నిర్మాణ పురోగతిపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అభివృద్ధి పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రాజెక్టును తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. కేవలం నాణ్యత మాత్రమే కాకుండా, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయడం ద్వారా భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నగరాన్ని సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం స్కిల్స్ యూనివర్సిటీలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పించాలని సీఎం సూచించారు. ఫ్యూచర్ సిటీ అథారిటీ కార్యాలయ భవన నిర్మాణ పనులను సీఎం స్వయంగా పరిశీలించి, డిజైన్లపై అధికారులతో చర్చించారు. యువతకు ఉపాధి నైపుణ్యాలను అందించే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశం. ఈ పర్యటనలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వర్సిటీ వైస్ ఛాన్సలర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న సీఎస్


## 2047 విజన్ సాధనే లక్ష్యం

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**రంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఆయన గ్రామస్థులతో నేరుగా మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సభలో ఏర్పాటు చేసిన సంక్షేమ, వైద్య ఆరోగ్య, ఉద్యాన వన శాఖల స్టాళ్లను సి.ఎస్. పరిశీలించారు. రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు వంటి పథకాల అమలు తీరును ఆయన ప్రజలకు వివరించారు. ఇదే సమయంలో విద్యార్థుల కోసం డైట్, కాస్మెటిక్ ఛార్జీల పెంపు, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఇందిరమ్మ కుటుంబ బీమా వంటి నూతన పథకాలపై అవగాహన కల్పించారు. సంక్షేమ పథకాలను అత్యంత పారదర్శకంగా అమలు చేస్తూ ప్రతి అర్హుడికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు.

**గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం : కలెక్టర్**

జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ.. తాగునీరు, రహదారులు, పారిశుధ్యం, విద్యా వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రత మరియు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి ్మ చెక్కులు, దివ్యాంగులకు ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కూడా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, ఇతర జిల్లా అధికారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ దీపక్ తివారి

## ఆన్‌లైన్ ద్వారానే ఇసుక సరఫరా

### రీచ్‌ల వద్ద అక్రమాలకు కళ్లెం

### కలెక్టర్ దీపక్ తివారి ఆదేశం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** జిల్లాలో ఇసుక సరఫరా పూర్తిగా ఆన్లైన్ ద్వారానే చేపట్టాలని కలెక్టర్ దీపక్ తివారి సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఇసుక సరఫరా వినియోగం, నిల్వలు, రవాణా తదితర అంశాలపై రెవెన్యూ అదనపు కలెక్టర్ రాజేశ్వరి, మైన్స్ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అవసరాల కోసం, ప్రభుత్వ అవసరాల కోసం అవసరమైన ఇసుకను పూర్తిగా ఆన్లైన్ విధానం లోనే చేసుకొని పొందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక రీచ్‌ల వద్ద నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించడంతో పాటు అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా ఇసుక అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆన్లైన్ బుకింగ్ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఇసుక నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. పిపిటి ద్వారా ఇసుక ఆన్లైన్ ద్వారా బుక్ చేసుకునే విదా నాన్ని ఈడీఎం మహమ్మద్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, పీఆర్ ఈఈ ఉమేష్, మైనింగ్ ఏడీ సత్యనారాయణ, తహసీల్దార్లు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

## జూన్ 2 నుంచి ఇందిరమ్మ జీవిత బీమా

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా అలియాబాద్ సభలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ కీలక ప్రకటన చేశారు. జూన్ 2వ తేదీ నుంచి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని వర్తింపజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. మేడ్చల్ జిల్లా అలియాబాద్, ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక వార్డు సభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మున్సిపల్ చైర్పర్సన్లు కె. శిరీష కృష్ణారెడ్డి, శ్రీదేవిలతో కలిసి ఆయన సభలను ఉద్దేశించి మాట్లాడారు. కొత్త పథకాల అమలుకు శ్రీకారం ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటికే అమలులో ఉన్న మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే ఈ సభల ఉద్దేశమని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉదయం అల్పాహారంతో పాటు వారంలో మూడు రోజుల చొప్పున పాలు, రాగిజావను అందించనున్నట్లు వివరించారు. ఇంటర్ విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం మరియు దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాల పంపిణీ వంటి కీలక నిర్ణయాలను ప్రభుత్వం తీసుకుందని పేర్కొన్నారు.

## మాడ్గుల కొత్త చెరువుపై ఆక్రమణల పడగ

### తొలగించాలని స్థానికుల ధర్నా

**మాడ్గుల, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం అప్పారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న కొత్త చెరువు ఆక్రమణల పర్వం ఇప్పుడు కలకలం రేపుతోంది. నీటిపారుదల చట్టాలను ఏమాత్రం ఖాతరు చేయకుండా, సర్వే నంబర్ 168లో సాగుతున్న అక్రమ కార్యకలాపాలపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో, విసిగిపోయిన గ్రామస్తులు గురువారం భారీ ధర్నాకు దిగారు. గ్రామస్థుల కథనం ప్రకారం.. చెరువు పరిధిలో ఇరిగేషన్, వాల్టా, ప్రభుత్వ ఆస్తుల రక్షణ చట్టాలను బాహాటంగా ఉల్లంఘిస్తూ అనేక అక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా నీటిపారుదల నిబంధనల ప్రకారం అలుగు నుంచి వచ్చే నాలాకు అడ్డంగా ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదనే నిబంధన ఉన్నప్పటికీ, పట్టాదారు ఏకంగా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. నాలా ద్వారా వచ్చే నీరు కాజ్వే మీదుగా అవతలికి వెళ్లకుండా అడ్డుకట్ట వేయడం, నీటి ప్రవాహాన్ని నిలిపివేసేలా భూమి ఎత్తును పెంచడం వల్ల సహజ ప్రవాహం పూర్తిగా దెబ్బతిన్నదని వారు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమాల కారణంగా వర్షాకాలంలో చెరువులో నీటి నిల్వ తగ్గిపోవడమే కాకుండా, సమీప వ్యవసాయ భూములకు సాగునీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ఆక్రమణలను తొలగించాలని ఆందోళనకారులు మాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జగన్ తో పాటు గోవింద్ శ్రీధర్, రమేష్, అంజయ్య, చంద్రయ్య, రాములు, నర్సింహా, యాదయ్య, మల్లయ్య, జంగయ్య, మల్లేష్, యాదగిరి, మహేష్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంజన్నకు నీరాజనం

## భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి



షాద్‌నగర్‌లో హనుమంతుని పూజల్లో పాల్గొన్న భక్తులు





దేవరయాంజాల్‌లో శ్రీసీతారాముల జాతర,రథోత్సవ ఊరేగింపులో పాల్గొన్న పూజారులు, నిర్వాహకులు, నాయకులు, భక్తుల దృశ్యం



.దేవరయాంజాల్ శ్రీసీతారామచంద్రస్వామిని జాతర సందర్భంగా దర్శించుకున్న భక్తజనం దృశ్యం





చేవెళ్లలో పూజల్లో పాల్గొన్న భక్తులు



పెద్దేముల్‌లో..పల్లకిసేవ నిర్వహిస్తున్న భక్తులు

**రంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి ఉత్సవాలు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా భక్తిశ్రద్ధల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. గురువారం ఉదయం నుంచే అంజనేయస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తుల కోసం వివిధ ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఇబ్రాహింపట్నం, మహేశ్వరం, షాద్నగర్, శంషాబాద్ తదితర ప్రాంతాల్లో జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మహేశ్వరం మండలంలో సిఐ రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి, ఊరేగింపులు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా పలుచోట్ల సాయంత్రం వేళల్లో శోభాయాత్రలు నిర్వహించారు. జై హనుమాన్, జై శ్రీరామ్ అనే నినాదాలతో జిల్లావ్యాప్తగా ఉన్న హనుమాన్ ఆలయాలు మారుమోగాయి. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు బారులుతీరారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తూ పునీతులయ్యారు. ఉదయం నుంచే భక్తులు అంజన్న ఆలయాలకు బారులు తీరి పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచే అభిషేకాలు, అలంకరణలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు, సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.మహేశ్వరం మండలంలోని నాగారం, ఘట్టుపల్లి, పెండ్యాల, అమీర్‌పేట, డబిల్‌గూడ మన్‌సాన్‌పల్లి, తుమ్మలూర్, సిరిగిరిపురం, కోళ్లపడకల్, దుబ్బచర్ల, కల్వకోల్ తదితర గ్రామాల్లో వీరాంజనేయ స్వామివారి ఆలయాలన్ని వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హనుమాన్ చాలీసా పారాయణాలతో ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు.

### హనుమంతుని జీవితం మానవాళికి ఆదర్శప్రాయం

**ఎసిపి లక్ష్మీనారాయణ**

**షాద్‌నగర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** హనుమంతుని జీవితం సమస్త మానవాళికి, ముఖ్యంగా నేటి యువతకు అత్యంత ఆదర్శప్రాయం అని షాద్నగర్ ఏసిపి అన్నారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గురువారం షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలోని సోలిపూర్ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ సీతారాం హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హనుమంతుడు భక్తి, శక్తి, యుక్తి, మరియు నిశ్చలమైన సేవాభావానికి నిలువెత్తు రూపం అని, రామాయణంలో ఆయన పాత్ర, నిస్వార్థంతో కూడిన కార్యాచరణ, సవాళ్లను అధిగమించే విధానం ఎంతో స్ఫూర్తిదాయకం అని అన్నారు. హనుమంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్రాచార్య, అర్చకులు, ప్రమోద్, సునీల్ పంతులు ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం ఆకు పూజ మహా మంగళ హారతి తదితర కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం పట్టణానికి చెందిన ఎల్కుర్తి నారాయణ వరలక్ష్మి దంపతులు వారి కుమారులు రామకృష్ణ, శ్రీనివాస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అన్నదానం చేసిన ఎల్కుర్తి నారాయణ వరలక్ష్మి కుటుంబ సభ్యులను పూలమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్, జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్, శంకర్ గౌడ్, లక్ష్మారెడ్డి, యాదగిరి, తులసి రామ్, రఘునందన్ రెడ్డి, సుప్ప నర్సింలు, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, సుప్ప కృష్ణయ్య, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, జగన్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, రవి, హనుమంత్ రెడ్డి, రవీందర్, నరసింహులు, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు..**

హనుమాన్ విజయోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని శివమారుతి గీత అయ్యప్ప మందిరంలో అభయ ఆంజనేయస్వామి వారికి ఉదయం నుంచే విశేష పూజ కార్యక్రమాలను నిర్వహించారు. దేవాలయ ప్రాంగణం ఆంజనేయ స్వామి నామస్మరణతో మార్మోగింది. ప్రతి సంవత్సరం ఆంజనేయ విజయోత్సవం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అర్చకులు రవి శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు లష్కర్ ఆంజనేయులు, కార్యదర్శి రెటికల్ నందీశ్వర్, కోశాధికారి దాసరి కృష్ణయ్య, భక్తులు పాల్గొన్నారు.

### ఘనంగా జరిగిన శ్రీసీతారాముల జాతర

**శామీర్‌పేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** దేవరయాంజాల్‌లోని రామాలయంలో శ్రీసీతారాముల జాతర, రథోత్సవ ఊరేగింపు సందర్భంగా భక్తులు వేలాదిగ తరలివచ్చి శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. బుధవారం రాత్రి జాతర, గురువారం తెల్లవారు జామున రథోత్సవం ఘనంగా జరిగింది. శ్రీసీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు వారం రోజుల పాటు అంగరంగ వైభవంగా ఘనంగా జరిగి గురువారం సాయంత్రంతో ముగిశాయి. జాతర సందర్భంగా బుధవారం రాత్రి వేలాదిగ భక్తజనం విచ్చేయటంతో ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కిటకిటలాడింది. శామీర్‌పేట డివిజన్ పరిధిలోని దేవరయాంజాల్‌లోని రామాలయం ఈఓ వీరేశం పర్యవేక్షణలో దాతల సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతంగ నిర్వహించారు. మార్చి 23న ఆలయ ప్రధాన అర్చకులు కందాళ సీతారామచార్యుల పలువురు దాతల ఆధ్వర్యంలో ప్రతి రోజు యజ్ఞ,హోమాలు, ప్రత్యేక సేవా కార్యక్రమాలు, కోలాటం వంటి సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది. బుధవారం రాత్రి జాతర, గురువారం తెల్లవారు జామున రథోత్సవ ఊరేగింపు, ఆ తరువాత చక్రతీర్థం, పూర్ణాహుతి, దోపుసేవ, శ్రీపుష్పయాగం నిర్వహించి బ్రహ్మోత్సవాలకు ముగింపు పలికారు. ఈ కార్యక్రమంలో జాతర,రథోత్సవ బ్రహ్మోత్సవాలలో జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, మాజీ ఎంపిపి నాలిక యాదగిరి, ఆలయ మాజీ చైర్మన్లు దాసరి గోపాల్‌రెడ్డి, పెండెం లక్ష్మినారాయణ, పన్నాల వీరారెడ్డి, పన్నాల సుదాకర్‌రెడ్డి, మాజీ సర్పంచు గోల్డ్ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి వి.సునీతలక్ష్మి, జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్, మాజీ ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు, పలువురు దాతలు, మాజీ ధర్మకర్తలు, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

### ముగిసిన హనుమాన్ దీక్ష

**చేవెళ్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** హనుమత్ దీక్షను నియమ నిష్టలతో పూర్తి చేయడం ఆనందంగా ఉంది అని భక్తులు తెలిపారు. హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం చేవెళ్లలోని సాయిబాబా మందిర ప్రాంగణంలో దీక్ష ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. దీక్ష పూర్తిచేసుకున్న వారు సంప్రదాయ ప్రకారం విరమణ క్రతువులు చేపట్టారు. ప్రధాన అర్చకుడు అమిత్ శెట్టి హోమం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. కార్యక్రమంలో మాలధారులు సురేందర్, శ్రీపాల్ చంద్రశేఖర్ మహేందర్ గొంగుపల్లి శేఖర్, సాయిబాబా ఆలయ చైర్మన్ అర్థ శేఖర్ రెడ్డి, స్థానిక ప్రముఖులు సున్నపు వసంతం, సీనియర్ పాత్రికేయులు కడమంచి ఆనంద్, బేగరి శ్రీనివాస్, ఆలయ నిర్వాహకులు వడ్డే యాదయ్య, గుడిసె శ్రీనివాస్ భక్తులు పాల్గొన్నారు.

**పెద్దేముల్‌లో..**

**పెద్దేముల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** గురువారం హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో హనుమాన్ పల్లకిసేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, ఆంజనేయ, గోపాలక్రిష్ణ ఆలయ కమిటిల మాజీ చైర్మెన్లు ప్రసాద్‌గౌడ్, ముదిని రాములు పాల్గొన్నారు.

**బార్లావుపల్లిలో..**

**పూడూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** పూడూరు మండలం పరిధిలోని చెన్‌గోముల్ అనుబంధ గ్రామం బార్లావుపల్లిలో గత రెండురోజులుగా జరుగుతున్న పలు దేవతా విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాల్లో భాగంగా గురువారం హనుమాన్ మందిరంలో మహాహోమంతోపాటు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు బురిగేరి శ్రీనివాస్‌రెడ్డి తదితరలు పాల్గొని హనుమాన్, శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. చెన్‌గోముల్,ెంగడి మామిడిపల్లి, బార్లావుపల్లి తదితర భజన మండళ్ల సభ్యులు పాల్గొని సంకీర్తనలు ఆలాపించారు.

**చీర్యాలలో ..**

**కీసర, ఏప్రిల్2, ప్రభాతవార్త :** చీర్యాల లక్ష్మీనృసింహ్మా స్వామి ఆలయంలో హనుమాన్ విజయోత్సవం వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. శ్రీ ఆంజనేయ స్వామి వారికి ఉదయం పంచామృత నవ కలశాభిషేకం మన్యసూక్త పారాయణం వివిద రకాల పుష్పాలు తమల పాకులతో అర్చన చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ,ఫౌండర్ ట్రస్టీ మల్లారపు శ్రీ హరిగౌడ్ తదితరులు పాలొన్నారు.

**హనుమంతుడి ర్యాలీలో వడ్ల నందు**

**వికారాబాద్, ప్రభాతవార్త :** హనుమ జయంతి సందర్భంగా గురువారం వికారాబాద్ పట్టణంలో హిందూ ఉత్సవ కమిటీ నాయకులు, ఇతర హిందూ సంఘాల నాయకులు, బీజేపీ నాయకులు హనుమంతుడి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున యువకులు, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు. జై శ్రీరామ్, జై భజరంగ బలి నినాదాలతో పట్టణ వీధులు మారు మ్రోగాయి. ఈ ర్యాలీలో బీజేపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ వడ్ల నందు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.

**హనుమాన్ దేవాలయాలకు భక్తుల తాకిడి**

ఆమనగల్లు ఏప్రిల్ 2 ప్రభాతవార్త: హనుమాన్ జయంతి సందర్భంగా పలు దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తుల రాక మొదలయ్యింది. అంగడి బజార్ హనుమాన్ దేవాలయం, జంగారెడ్డిపల్లి సమీపంలోని అంతి రేంతిరి కొండ హనుమాన్ దేవాలయంలో పలు ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించారు. భక్తుల తాకిడితో ఆలయాలు రద్దీగా కనిపించాయి. మూల విరాట్లను దర్శించుకుని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రామకృష్ణ అయ్యగారు. కౌన్సిలర్ నాగిళ్ళ జగన్. పాతకోట శ్రీశైలం (శిరి).జెజ్జాల ఆనంద్.దాస్యం వంశీ. ముఖ్యరి వెంకటేష్.కోట్ల వెంకటేష్.లండం మల్లేష్. నరేష్.రామకృష్ణ మరియు భక్తులు పాల్గొన్నారు.

**హనుమంతుని జీవితం మానవునికి అదర్శం**

**-చేవెళ్ల సిఐ శ్రీధర్ భూపాల్ వెల్లడి**

**చేవెళ్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

హనుమంతుని జీవితం సమస్త మానవాళికి అదర్శమని, కులమతాలకు అతీతంగా హనుమాన్ జయంతిని జరుపుకోవాలని చేవెళ్ల సిఐ శ్రీధర్ భూపాల్ సూచించారు .హనుమాన్ జయంతిని పురస్కరించుకుని గురువారం చేవెళ్ల మండలం నాంచేరి గ్రామంలో జయంతి వెడుకలను నిర్వహించారు.నాంచేరి మాజీ సర్పంచ్ సక్కుబాయి అమరేందర్‌గౌడ్ అద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సందర్భంగా చేవెళ్ల సిఐ శ్రీధర్ భూపాల్ మాట్లాడుతూ హనుమంతుని జివిత చరిత్రను యువత అదర్శంగా తీసుకుకోవాలన్నారు.హనుమంతుడు భక్తి,శక్తి, యుక్తి, నిశ్చలమైన సేవాభావాలనికి పిలువెత్తు నిధర్శనమన్నారు.రామాయాణంలో హనుమంతుని పాత్ర నిస్వార్ధంతో కూడి కార్యచరణ సవాళ్లను ఆదిగమించే విధానం ఎంతో స్పూర్తిదాయకం అన్నారు. అనుమంతుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. చేవెళ్ల డిటెక్టివ్ ఇన్స్‌పెక్టర్ ఉపేందర్,ఎస్ఐ వనం శిరిష,తహసీల్దార్ అమలింగంగౌడ్,నాంచేరి సర్పంచ్ అశోక్,మాజీ సర్పంచులు అమరేందర్‌గౌడ్,గ్రామస్తులు కె.లింగం, ,శేఖర్‌గౌడ్, కుమార్‌గౌడ్,నర్సింలు,రాజలింగం, చంద్రన్న, పెంటన్న, రాజేందర్,అనాథరెడ్డి, శివలింగం, యాదయ్య,సుదర్శన్ తదితరులు పాల్గోన్నారు.



కీసరలో ఆంజనేయ స్వామికి తమలపాకులు, నిమ్మకాయలతో అలంకరణ దృశ్యం



బార్లావుపల్లి హనుమాన్ మందిరంలో పూజలు చేస్తున్న భక్తులు



హేమాద్రి వెంకటేశ్వరస్వామికి అభిషేకం చేస్తున్న ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్‌రెడ్డి దంపతులు



హనుమ ర్యాలీలో పాల్గొన్న వడ్ల నందు



అంగడి బజార్ హనుమాన్ దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు



నాంచేరి గ్రామంలో నిర్వహించిన హనుమాన్ జయంతిలో పాల్గోన్న చేవెళ్ల సిఐ శ్రీధర్ భూపాల్

---



పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్లు

### టాస్క్‌ఫోర్స్, పోలీసుల సంయుక్త దాడులు

**..అక్రమ ఇసుక రవాణ చేస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత**

**...ఎస్ఐ ప్రశాంత్‌వర్ధన్**

**పెద్దేముల్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణ చేస్తున్న మూడు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకొని కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రశాంత్‌వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలో గల మంబాపూర్, కందనెల్లి గ్రామ శివారులలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై టాస్క్‌ఫోర్స్, పెద్దేముల్ పోలీసులు సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. మండలంలో ఎవరైన అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

### ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**మేడ్చల్, ఏప్రిల్ 2. ప్రభాతవార్త :** ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని రాజబొల్లారం గ్రామంలో గురువారం మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి అధ్యక్షత వార్డు సభను నిర్వహించారు. ఈ సభకు జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను సమస్యలు అడిగి తెలుసు కున్నారు. వార్డు సభలలో సమస్యలను గుర్తించి వాటిని పరి ష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వ అందిస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. పథకాలను ప్రజలకు చేరువయ్యేలా అధికారులు పాటుపడాలని అదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భూపాల్, మున్సిపల్ కమిషనర్ స్వామి నాయక్, నోడల్ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**విజయవంతమైన గ్రామసభలు**

**తలకొండపల్లి ఏప్రిల్2, ప్రభాతవార్త:**తలకొండపల్లి మండల పరిధి ఆయా గ్రామాల్లో గురువారం నాడు నిర్వహించిన గ్రామసభలు విజయవంతమయ్యాయి. తలకొండపల్లి మండల పరిధిలోని లింగ రావు పల్లి గ్రామంలో సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభ విజయవంతమైంది. తలకొండపల్లిలో సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్, వెంకట్రావు పేట గ్రామంలో సర్పంచ్ ఉమ్మడి మహేష్ , పడకల్ గ్రామంలో సర్పంచ్ దోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి, చీపునుంతల గ్రామంలో సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్నల ఆధ్వర్యంలో నిర్వహించిన సభలు విజయవంతంగా ముగిశాయి. ఆయా గ్రామాల్లోని గ్రామస్తులు పాల్గొని ఆయా శాఖల అధికారుల నివేదికలు చదివి ప్రజా పాలన ప్రగతి నివేదికలు నిర్దేశించారు. భవిష్యత్తులో చేయ వలసిన పనులు తదితర కార్యక్రమాలు ప్రజలకు గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు గ్రామ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.



మండల విద్యాధికారికి శుభాకాంక్షలు తెలుపుతున్న పిఆర్‌టియు నాయకులు.


### మండల విద్యాధికారిని కలిసిన పిఆర్‌టియు నాయకులు

**తాండూరు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా తాండూరులో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండల విద్యాధికారి ఇందుప్రియను పిఆర్‌టియు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. తాండూరు మండల విద్యాధికారి వెంకటయ్యగౌడ్ పదవివిరమణ చేశారు. మండల విద్యాధికారినిగా ఇందుప్రియ బాధ్యతలు స్వీకరించారు. గురువారం పిఆర్‌టియు తెలంగాణ నాయకులు మహమ్మద్ ఖుద్దూస్, అబ్దుల్ రహ్మాన్, మహమ్మద్ ఒమర్ తదితరులు విద్యాధికారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

### ఉత్సాహంగా ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక

**-సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన**

**దౌల్తాబాద్,ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారంరోజు దౌల్తాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో గ్రామ సభలను నిర్వహించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ సభలు కొనసాగుతున్నాయి .ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హతలు,లబ్ది పొందే విధానంపై అధికారులు,ప్రజా ప్రతి నిధులు ప్రజలకు వివరించారు.గ్రామాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించడంతో పాటు,ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఈ సంధర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ..అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ సంకల్పమని,గ్రామ సభల ద్వారా పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ సభల్లో ఆయా గ్రామాల సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,వార్డు సభ్యులు,స్థానిక నాయకులు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### నాంచేరి గ్రామాన్ని అదర్శంగా తీర్చిదిద్దుతా

**-నాంచేరి సర్పంచ్ పులుమామిడి అశోక్**

చేవెళ్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:

నాంచేరి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని నాంచేరి సర్పంచ్ పులుమామిడి అశోక్ అన్నారు. గురువారం చేవెళ్ల మండలం నాంచేరి గ్రామ పంచాయతీ కార్యాలయంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా నాంచేరి సర్పంచ్ పులుమామిడి అశోక్ మాట్లాడుతూ గ్రామంలో నెల కొన్న సమస్యలను అంచలంచేలుగా పరిష్కరిస్తామన్నారు. గ్రామంలోని సమస్యలను విన్నవించాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం కార్యక్రమాన్ని ప్రతి నిత్యం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి పురందర్‌దాస్, గ్రామ కార్యదర్శి,అంగన్ వాడి టిచర్‌లు తదితరులు పాల్గోన్నారు.

### ప్రజలకు శుద్ధజలాలందించేందుకు వాటర్ ప్లాంట్ ప్రారంభం

**జవహర్ నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** గబ్బిలాల పేట్‌లో ప్రజలకు శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌ను మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేసవి కాలంలో త్రాగునీటి అవసరం అధికంగా ఉండటంతో ఇటువంటి ప్లాంట్లు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.



పేద మరియు మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరకే శుద్ధమైన నీటిని అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ప్లాంట్ నిర్వాహకులు శాగా వెంకటేష్ మాట్లాడుతూ, స్థానిక ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన త్రాగునీటిని అందించడమే తమ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు

### శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**వికారాబాద్, ప్రభాతవార్త :** శనగల కొనుగోలు కేంద్రాన్ని వికారాబాద్ పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో గురువారం మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ శాసనసభ సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు ఈ ప్రాంత రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. మార్క్‌ఫెడ్, డీసీఎంఎస్ వారి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం నిర్వహణ కొనసాగుతుందని అన్నారు. కొనుగోలు కేంద్రంపై వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. శనగలకు ప్రభుత్వ మద్దతు ధర రూ.5,875 లు నిర్ణయించడం జరిగిందని తెలిపారు.



శనగల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంఎంసీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్

రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎసీ వైస్ చైర్మన్ మల్లేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణ, కిషన్ నాయక్, మహిపాల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కృష్ణ రెడ్డి, చిగుళ్లపల్లి రమేష్‌కుమార్ రెడ్యానాయక్, డీసీఎంఎస్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి, మండల వ్యవసాయధికారి ప్రసన్న లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




వెంకటేశ్వరాస్వామి గిరి ప్రదక్షనలో పాల్గొన్న సిఐ ఆంజనేయులు

### భక్తి శ్రద్ధలతో గిరి ప్రదక్షిణ

**కీసర, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** నాగారం డివిజన్ పరిధిలోని రాంపల్లిదాయర వెంకులోనిట్ట శ్రీ హేమాద్రి వెంకటేశ్వరస్వామికి భక్తులు భక్తి పారవశ్యంలో గురువారం గిరి ప్రదక్షణ చేశారు. హనుమత్ విజయోత్సవాన్ని పురస్కరించుకుని ఇక్కడ ప్రతి పౌర్ణమి రోజున గిరి ప్రదక్షణ నిర్వహించటం పరిపాటి. ఉదయం పవిత్రమైన వేళలో శ్రీ వెంకటేశ్వరస్వామి పాదములను సూర్యకిరణాలు తాకిన దివ్య దృశ్యం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది. మేళ తాళాల నడుమ భక్తులు నృత్యాలు, గీతాలాపనలు చేస్తూ భక్తి తన్మయత్వం పొందారు. శ్రీ వీరాంజనేయ స్వామి వారికి విశేష అభిషేకం నిర్వహించి పుష్ప ఫల నైవేద్యాలు సమర్పించగా వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. వీరాంజనేయ స్వామి లాకెట్‌ను భక్తులకు ప్రసాదంగా అందించారు. ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్‌రెడ్డి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిఐ ఆంజనేయులు గిరి ప్రదక్షణలో భాగంగా స్వామి వారి పల్లకిని ఎత్తుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ దేవస్థాన కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

### చేవెళ్లలో చలివేంద్రం ప్రారంభం


**చేవెళ్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేవెళ్ల మండల కేంద్రంలో సీనియర్ ఎల్ఐసి



ఏజెంట్ వెంకటరెడ్డి గురువారం చేవెళ్లలో చలివేంద్రం ప్రారంభించారు. మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతా వెంకటరెడ్డి, బిజెపి మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జి సేవెళ్ల మహేందర్, బిజెపి మున్సిపాల్టీ అధ్యక్షులు అత్తిలి అనంతరెడ్డి, రాష్ట్ర బిజెపి ట్రెనింగ్ సెల్ కన్వీనర్ సుధీంద్ర, మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, కౌన్సిలర్లు శైలజాఆగిరెడ్డి, మద్దెల శ్రీనివాస్, చంద్రయ్య , బిజెపి నాయకులు కుంచం శ్రీనివాస్, మల్గారి వైభవ్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, జయసింహ, వడ్డే గణేష్, అల్లాడ భోజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**చేవెళ్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** చెవెళ్ల పట్టణంలో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఏకలవ్య గ్రామీణ వికాస ఫౌండేషన్, సేవ ఫౌండేషన్ సహకారంతో, పుష్పగిరి ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. మున్సిపల్ చైర్పర్సన్ సమతా వెంకటరెడ్డి, పుష్పగిరి ఐ ఫౌండేషన్ వైస్ చైర్మన్ డాక్టర్ విశాల్ గోవింద్ హరి, మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## మీడియాకు అనుమతినివ్వాలి

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కవరేజీకి మీడియా ప్రతి నిధులను అనుమతించాలని కోరుతూ గురువారం ఇబ్రహీం పట్నం జర్నలిస్టులు మున్సిపల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ నెల 4న జరిగే ఎన్నికల ప్రక్రియను ప్రజలకు ఎప్పటికప్పుడు వివరించేందుకు అవకాశం కల్పించాలని పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలని వారు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన అధికారి, ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

## నాగ్ సాన్ పల్లి పాఠశాలకు యువకుల అండ

**ధారూర్,ఏప్రిల్ 2,ప్రభాత వార్త :** ధారూర్ మండల పరిధిలోని నాగ్ సాన్ పల్లి గ్రామంలో యువకులు సామాజిక బాధ్యతను చాటుకున్నారు. గ్రామానికి చెందిన సురేష్, నవీన్, హరేందర్,ప్రశాంత్‌లు కలిసి స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఒక సౌండ్ సిస్టమ్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ రేఖ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు గోపాల్ పాల్గొని దాతలను అబి .నందించారు.




పాఠశాలకు సౌండ్ బాక్స్‌లను విరాళం ఇస్తున్న యువకులు

సర్పంచ్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి యువత ముందుకు రావడం శుభపరిణామమని, వీరిని స్పూర్తిగా తీసుకుని గ్రామస్తులందరూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి సహకరించాలని కోరారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

**కేశంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కాకులూరు గ్రామానికి చెందిన సిద్ధపురం లింగయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తెల్లవారుజామున మృతి చెందాడు. లింగయ్య మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ నాయకులు అతని కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సర్పంచ్ జట్టూరి జయమ్మ నాగిరెడ్డి, మాజీ డిప్యూటీ సర్పంచ్ తైద పర్వతాలు, వార్డు సభ్యులు గోపని బాలమణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోపని భీమయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు కోడూరు రాములు, మహాలింగేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ ఎదిరే మల్లేష్, ఎదిరి శ్రీశైలం, పంది లింగమయ్య, కోడూరు శ్రీశైలం, కోడి గంటి జంగయ్య, చాకలి వెంకటేష్, కరికే శ్రీనివాస్, కడుపు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

## సిసి రోడ్డు పనులు ప్రారంభం

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్, 2,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో గురువారం సిసి రోడ్డు పనులను సర్పంచ్ సనా సలీం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిధులు మంజురు చేస్తుందని అన్నారు. గ్రామంలో సిసి రోడ్డు పనుల ఏర్పాటుకు ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు 6లక్షల 50వేలు మంజురు అయినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రశేఖర్, పంచాయితీ కార్యదర్శి సౌజన్య, వెంకటయ్య, శ్రీనివాస్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ సనా సలీం

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ఆశయం!

**ఎఎంసి చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి!**

**కొందుర్గు, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని షాద్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ సులోచన కృష్ణారెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి నివేదిక 2026లో భాగంగా 99 రోజుల ప్రణాళికను పురస్కరించుకొని గురువారం నాడు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ ఆవరణలలో సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు జరిగాయి. గ్రామసభలను పురస్కరించుకొని ఆమె కొందుర్గు, తంగళ్ళపల్లి, ఆగిరాల,వెంకిర్యాల గ్రామాలలో జరుగు తున్న గ్రామసభల్లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా పాలన ప్రగతి నివేదిక కార్యక్రమాన్ని తీసుకుందని ఈ 99 రోజుల్లో పాటు అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలను శుభ్రపరచటం, గ్రామాలలో పారిశుద్ధం పనులు చేయటం జరుగుతుందన్నారు. గ్రామాలకు కావలసిన మౌలిక వసతులను గ్రామసభలలో చర్చించి ఎంపిక చేయాలని ఆమె సర్పంచులను పంచాయతీ సభ్యులను కోరారు. ఈ కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారులు, అన్ని శాఖల అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ వార్డు సభ్యులు, అంగన్వాడి ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలుపుకున్న ముడిమ్యాల సర్పంచ్

**-చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి**

**చేవెళ్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలను నిలుపుకున్న ముడిమ్యాల సర్పంచ్ గౌడిచర్ల శ్రీనివాస్ ప్రతి ఒక్కరికి అదర్శమని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఎన్నికల సమయంలో గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం అడపిల్ల పుడితే 21000,మగ పిల్లలు పుడితే 11000 ఇస్తానని హామిని గురువారం చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో గ్రామ సభలో ఏమ్మెల్యే కాలే యాదయ్య చేతుల మిదుగా ఐదుగురు మగ పిల్లలకు, ఇద్దరు అడ పిల్లలకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ ఎన్నికల హామిలను నెరవేర్చిన సర్పంచ్ గౌడిచర్ల శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందించాలన్నారు.మాట ఇవ్వడం కాదు ఇచ్చిన మాటను నిలుపుకున్న వారే నిజమైన నాయకులన్నారు. ఈ కార్యక్రమంలో ముడిమ్యాల సహకార సంఘం మాజీ చైర్మన్ గోనే ప్రతాప్‌రెడ్డి,మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్,గోనే జంగారెడ్డి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పుట్టిన అడ,మగ పిల్లలకు నగదును అందజేసిన చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య

## వెంకట్రావుపేట్ గ్రామంలో ఘనంగా గ్రామసభ

**సర్పంచ్ ఇమ్మడి మహేష్**

**తలకొండపల్లి ఏప్రిల్2,ప్రభాత వార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావుపేట గ్రామంలో ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన గ్రామసభ విజయవంతమైంది.గ్రామంలో వున్నా వివిధ సమస్యల పైన సర్పంచ్ ఇమ్మడి మహేష్ చర్చించారు.గ్రామ సభ దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది .అలాగే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ,అన్ని రకాల పెన్షన్స్ అందే విధంగా కృషి చేస్తామని ,ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన స్కీమ్స్ ప్రతి కుటుంబానికి 5లక్షల భీమా ఇతర అంశాలు సభలో ప్రజలకు వివరించడం జరిగింది. నూతనగా ప్రభుత్వం ఇచ్చిన బి.వీ ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇమ్మడి మహేష్, స్పెషల్ ఆఫీసర్ బాలమణి మేడం ,పంచాయతీ కార్యదర్శి జమీర్, మాజీ ఎంపీపీ లక్ష్మీ ౖదేవి రఘురాములు ,మాజీ ఉప సర్పంచ్ కమటం సురేందర్, ఉపసర్పంచ్ పోలె ప్రశాంత్ ,పెద్దలు గొరిగే వెంకటయ్య,మోకురాల వెంకటయ్య , పోలె ఎల్లయ్య వార్డు సభ్యులు మొక్తల సంతోష రాజు ,తోట శ్రీనివాస్ యాదవ్ ,చప్పిడి హుస్సేన్ ,కానుగుల భాగ్యమ్మ వెంకటయ్య ,బోల్గం యాదమ్మ, గువ్వ శంకరయ్య ఏఎన్ఎం సునీత, అంగన్ వాడి టీచర్ యమున, బుక్ కీపర్ అరుణ ,ఫీల్డ్ అసిస్టెంట్ కె.సత్యం ,ఆశావర్కర్లు సుమతమ్మ ,సంతోష సుజాత ,కొమురమ్మ , ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ ఎంగిడి రాజు, గ్రామ ప్రజలు వరికుప్పల మల్లేష్, ఇమ్మిడి ఆనంద్, చంద్రకుమార్,గొరిగే శివ,మొక్తల అండాలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఈఎంటి డే

**మేడ్చల్, ఏప్రిల్ 2. ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలో 108 అత్యవసర వాహన సిబ్బంది ఈఎంటీ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 108 సేవలు మరువలేనివి,అత్యవసర సమయంలో వైద్య సేవలు అందిస్తూ ఎంతోమంది ప్రాణాలను కాపాడుతు న్నటువంటి ఈఎంటీల రుణం తీర్చు కోలేమని ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ టి. శ్రీకాంత్, ఎమర్జెన్సీ ఎగ్జిక్యూటివ్ డి. తిరుపతి, ఈఎంటీలు పైలట్‌లు పాల్గొన్నారు.




కేక్ కట్ చేస్తున్న 108 వాహన సిబ్బంది

## ఎన్నికలు పారదర్శకంగా జరగాలి

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక ఈ నెల 4న సాఫీగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఇబ్రహీంపట్నంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మెజార్టీ కౌన్సిలర్లు బిఆర్ఎస్ వైపే ఉన్నారని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. స్థానిక ఎమ్మెల్యే రంగారెడ్డి ఎన్ని జిమ్మిక్కులు చేసినా చైర్మన్ పీఠం తమదేనని ధీమా వ్యక్తం చేశారు. ఫిబ్రవరిలోనే జరగాల్సిన ఎన్నికలను ఎమ్మెల్యే అరాచకాలతో రెండుసార్లు వాయిదా వేయించారని ఆరోపించారు.కౌన్సిలర్ల కిడ్నాప్‌లు, కోర్టు కేసులు వంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడినా ఫలితం లేదని మంచిరెడ్డి పేర్కొన్నారు. నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి అరాచకం చూడలేదు. వ్యాపారులు, రియల్టర్లు, అధికారులను ఎమ్మెల్యే ఏ విధంగా ఇబ్బంది పెడుతున్నారో ప్రజలు గమనిస్తున్నారని విమర్శించారు. రెండేళ్ల కాలంలో ఎమ్మెల్యే చేసిన తప్పుడు పనులను ప్రజల్లో ఎండగడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సత్తు వెంకటరమణారెడ్డి, జక్క రాంరెడ్డి, నిట్టు జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతూన్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు

**-చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య వెల్లడి**

**చేవెళ్ల, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో,మండల పరిధిలోని రావులపల్లి గ్రామాలల్లో వార్డు సభల్లో చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య, ఎస్సీ కార్పోరేషన్ ఇడి పద్మావతిలు పాల్గొన్నారు. ఈసందర్బంగా చేవెళ్ల ఏమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు కట్టించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుం దన్నారు.ప్రజాపాలనలో గ్రామాలు పట్టణాలు పరిశుభ్రంగా మారుతు న్నాయన్నారు.రెండెళ్ల కాంగ్రేస్ పాలనలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల కరెంట్,ఫించన్,రేషన్ కార్డు తదితర



రావులపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలోపాల్గోని మాట్లాడుతున్న చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య

పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు.మొదటి విడతలో నియోక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రెండవ విడతలో 3500 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందిస్తా



చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వార్డు సభలో విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య

మన్నారు.గ్రామాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. విద్యుత్,నీటి సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి,వైస్ చైర్మన్ రాము గౌడ్,కౌన్సిలర్‌లు బండారి శైలజ ఆగిరెడ్డి,మండలి కళ్యాణి యాదగిరి, మద్దేల శ్రీనివాస్,క్రిష్ణానాయక్,చేవెళ్ల మున్సిపల్ కమీషనర్ వెంకటేశం,రావులపల్లి సర్పంచ్ రామచంద్రయ్య,ఉప సర్పంచ్ బుర్ల అనుషఅంజన్‌కుమార్,పంచాయతీ కార్యదర్శి లింగం, స్పెషల్ అధికారి ప్రతిభ, వార్డు మెంబర్‌లు మెకిలా రమేష్,గోటూరి మల్లేశ్వరి, కౌకుంట్ల జ్యోతి, గోటూరి కుమార్‌గౌడ్,పట్లోళ్ల జైపాల్‌రెడ్డి,పెరిల నరసింహులు, కుమ్మరి గోపాల్,మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్,మాజీ ఉప సర్పంచ్ పట్లోళ్ల నాగిరెడ్డి,మాజి వార్డు సభ్యులు హనుమంత్‌రెడ్డి,పల్లె సత్యనారాయణ,కావలి సత్యనారాయణ, బద్దన్నుల్లా కుమార్, గజ్జల యాదయ్య, గోటూరి విజయ్ కుమార్‌గౌడ్,బుద్దన్నుల్లా క్రిష్ణా ప్రసాద్,చందన్‌వల్లి అశోక్, చందన్‌వల్లి బాస్కర్,చందన్‌వల్లి రవీందర్,చందన్‌వల్లి నరసింహులు, తలారి జంగయ్య,పల్లె శ్రీశైలం,బుర్ల శ్రీనివాస్,బుర్ల కుమార్,ప్రజా ప్రతినిధులు పాల్గోన్నారు.

## నాగారంలో సంపూర్ణ మద్యపాన నిషేధం

**గ్రామసభలో చారిత్రాత్మక తీర్మానం**

**ఉల్లంఘిస్తే రూ. 50 వేలు జరిమానా**

**ధారూర్,ఏప్రిల్ 2,ప్రభాత వార్త:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక స్ఫూర్తితో ధారూర్ మండల పరిధిలోని నాగారం గ్రామం ఆదర్శవంతమైన అడుగువేసింది. గురువారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఊరి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని "సంపూర్ణ మద్యపాన నిషేధం" విధిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నిరటి లక్ష్మీ ౖ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఏనుగుల శ్రీనివాస్, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు. గత కొంతకాలంగా గ్రామంలో మద్యపాన నిషేధంపై సాగుతున్న చర్చలకు ఈ సభతో కార్యరూపం లభించింది. సర్పంచ్ నిరటి లక్ష్మీ ౖ శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకుని, మద్యం మహమ్మారి వల్ల కలిగే అనర్థాలను వివరించగా, గ్రామస్తులందరూ మద్యరహిత గ్రామం వైపు మొగ్గు చూపారు. ఈ మేరకు ఏప్రిల్ 11, 2026 నుండి గ్రామంలో మద్యం విక్రయాలను పూర్తిగా నిషేధి స్తున్నట్లు సభ ప్రకటించింది.గ్రామంలోని మద్యం విక్రయదారులకు పంచాయతీ తరపున స్పష్టమైన గడువు విధించారు. విక్రయదారులు తమ వద్ద ఉన్న నిల్వలను ఏప్రిల్ 10వ తేదీ లోపు విక్రయిం చుకోవాలని, ఏప్రిల్ 11 నుండి నిబంధనలు అమలులోకి వస్తాయని స్పష్టం చేశారు. ఒకవేళ ఈ తీర్మానాన్ని ఉల్లంఘించి ఎవరైనా మద్యం విక్రయిస్తే, వారికి రూ .50 వేలు భారీ జరిమానా విధించనున్నట్లు గ్రామసభ హెచ్చరించింది. ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా నాగారం గ్రామం తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం పట్ల మహిళలు, యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సభలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, కారోబర్




## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో గ్రామసభలు

**కొడంగల్,ఏప్రిల్ 2ప్రభాతవార్త:**
కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల్లో వార్డు సభలతో పాటు మండల పరిధిలోని 25 గ్రామాల్లో గురువారం ప్రజా పాలన=ప్రగతి ప్రణాళిక గ్రామసభలు నిర్వహించారు.ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలు గ్రామసర్పంచ్‌ల అధ్యక్షతన నిర్వహించగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రత్యేక అధికారులు గ్రామసభల్లో చదివి వినిపించారు.మండల పరిధిలోని పర్సాపూర్ రైతువేదికలో గ్రామ సర్పంచ్ కన్నం రాధాశ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలకు జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్,కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి హజరై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.ప్రధానంగా రైతు భరోసా,రైతుభీమా,మహిళల ఉచిత బస్సు,రూ.500 సబ్సీడీ గ్యాస్,మహిళా సంఘాలకు రుణాలు,సబ్సీడీలు,200 యూనిట్‌ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇండ్లు,అయిల్ ఫామ్ సాగు, కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్,సన్న బియ్యం,వరికి బోనస్,కొత్త రేషన్ కార్డులు లబ్దిదారుల పేర్లు గ్రామసభలో చదివి వినిపించారు.ఇంకా అర్హత కలిగిన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు.కాగా పర్సాపూర్ గ్రామసభలో 11కేవీ విద్యుత్ లైన్ తొలగింపు,సీసీ రోడ్లు,మురుగుకాల్వల నిర్మాణాలు తదితర సమస్యలపై గ్రామస్థులు అదికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పం చ్‌లు,మున్సిపల్ వైస్‌చైర్మెన్ శంకర్‌నాయక్,కౌన్సిలర్ బత్తుల అనిత,కుశగారి రాజశేఖర్,సుష్మదామోదర్, హమీద్,వాణీశ్రీ మధుసుదన్‌యాదవ్,మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్,ఎంపీడీఓ ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.



పర్సాపూర్‌లో గ్రామసభలో మాట్లాడుతున్న సర్పంచ్ కన్నం రాధశ్రీనివాస్‌రెడ్డి




కొడంగల్ మున్సిపాలిటీ వార్డు సభలో పాల్గొన్న కౌన్సిలర్

## గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

**సర్పంచ్ చంద్రభూపాల్‌రావు**

**కుల్కచర్ల,ఏప్రిల్,1 ప్రభాతవార్త:** గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని సర్పంచ్ చంద్రభూపాల్‌రావు అన్నారు. గురువారం మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో 99 రోజులప్రణాళిక కార్యాచరణ గ్రామ సభ నిర్వహించారు.పలు అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామంలో తాగు నీరు, పరిశుద్యంపై ప్రత్యేక దృష్టి పేట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ బోల్ల అరుణ, ఎంపిఒ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



**రాంపూర్ గ్రామ సభలో..**

గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని సర్పంచ్ తిరుపతయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని రాంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో 99 రోజులప్రణళిక కార్యాచరణ గ్రామ సభ నిర్వహించారు.పలు అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరానికి కృషి చేస్తామని సర్పంచ్ తిరుపతయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి, వార్డు సభ్యులు ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి**

**సర్పంచ్ శ్రీనివాస్ నాయక్.....**

గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని లాల్‌సింగ్ తాండ గ్రామ పంచాయతీలో 99రోజుల కార్యాచరణ ప్రణాళిక గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులపై సమిక్షించారు. వేసవికాలంలో తలెత్తే తాగు నీటి కొరత, విధి దీపాల నిర్వహణ, గ్రామ పారిశుధ్యం వంటి ప్రధాన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేవిబాయి దేవుజా నాయక్ మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, గ్రామ సభ ద్వారా ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకోని, వాటిని తక్షణ పరిష్కారాం చూపపడం మా బాధ్యత అని అన్నారు. పారిశుద్యంపై ప్రతేక దృష్టి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి శారద, ఉప సర్పంచ్ బుజ్జి,వార్డు సభ్యులు గ్రామ నాయకులు తదిరులు పాల్గొన్నారు.



**పిరంపల్లి గ్రామంలో.........**

అదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సర్పంచ్ గడ్డం వెంకటయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని పిరంపల్లి గ్రామ పంచాయతీలో స్థానిక నాయకులతో కలిసి99రోజుల కార్యాచరణ ప్రణాళిక గ్రామసభ నిర్వహించారు.పలు అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామంలో తాగు నీరు, పరిశుద్యంపై ప్రత్యేక దృష్టి పేట్టామన్నారు.గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాచతి కార్యదర్శి అన్నపూర్ణ,ఉప సర్పంచ్ శాంత మొగులయ్య, వార్డు సభ్యులు, గ్రామ నేతలు, ప్రజలు పాల్గొన్నారు.

**కామునిపల్లి గ్రామంలో............**

గ్రామ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతమని గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని సర్పంచ్ మోర సత్యమ్మ వెంకటేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కామునిపల్లిగ్రామపంచాయతీ కార్యాలయంలో 99 రోజులప్రణళిక కార్యాచరణ గ్రామ సభ నిర్వహించారు.పలు అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరానికి కృషి చేస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.



పిరంపల్లి గ్రామంలో...



.యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికే ఇటువంటి క్రీడా పోటీలు

## యువతలోని నైపుణ్యాన్ని వెలికితీయడానికే క్రీడా పోటీలు

**దౌల్తాబాద్‌లో అట్టహాసంగా ప్రారంభంమైన క్రికెట్ టోర్నమెంట్**

**దౌల్తాబాద్,ఏప్రిల్ 2,ప్రభాతవార్త:**
కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలో క్రికెట్ పండుగ వాతావరణం నెలకొంది.టీఎంపీఎస్ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ కోట్ల హన్మంతు ముది రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారంరోజు స్థానిక నాయకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు.ఈ సంధర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకొని,టాస్ వేసి ఆటను ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ..యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికే ఇటువంటి క్రీడా పోటీలు దోహదపడతాయని పేర్కొన్నారు.మండల,నియోజకవర్గ స్థాయిలోనే కాకుండా,రాష్ట్ర స్థాయిలో క్రీడాకారులు ఎదగాలని ఆయన ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,స్థానిక ప్రజా ప్రతి నిధులు,యువకులు,క్రీడాభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ నుంచే విద్యార్థి దశ ప్రారంభం

**-విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేసిన నాయకులు కానుగుల రవి ముదిరాజ్.**

**కేశంపేట, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :**
అంగన్వాడీ నుంచే విద్యార్థి దశ ప్రారంభం అవుతుందని,ప్రతి ఒక్కరు విద్యార్థులను ప్రైవేట్ పాఠశాలలకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు,అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని అన్నారు యువజన సంఘం అధ్యక్షులు కానుగుల రవి కుమార్ ముదిరాజ్ అన్నారు. కేశంపేట మండలం దత్తాయ పల్లి గ్రామంలో గురువారం అంగన్వాడి విద్యార్థులకు సొంత ఖర్చులతో ప్లేట్ పంపిణీ చేశారు .ఈ సందర్భంగా రవి ముదిరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరాలంటే ప్రభుత్వ పాఠశాల లోని నాణ్యమైన విద్య అందుతుందని అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలోనే అందుబాటులో ఉంటారని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలంటే విద్యార్థి దశని కీలకమని ఆయన అన్నారు. .మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టేందుకు మేము సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు . విద్యపై ఉన్న మమకారంతో విద్యార్థులకు సేవా కార్యక్రమాలు చేస్తున్న యువ నాయకుడు రవి ముదిరాజులు గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినం దించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జ్యోతి,స్వాతి రెడ్డి,సురేందర్ రెడ్డి,యాదయ్య, నీలమ్మ, సుజాత, అశ్విని, తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీలో చిన్నారులకు ప్లేట్లు అందజేస్తున్న రవి ముదిరాజ్

## పంచాయితీల అభివృద్ధికి గ్రామ సభల్లో చర్చ

**చౌడపూర్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి గ్రామపంచాయితీల అభివృద్ధి,సమస్యల పరిష్కార చర్యలపై చర్చించారు.. మండల కేంద్రమైన చౌడపూర్ గ్రామ పంచాయితీలో గురువారం సర్పంచ్ నవీన్ కుమార్ ఆద్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో మండల ప్రత్యేకాధికారి( పి.ఈ.ఈ) ఉమేష్ , గ్రామ ప్రత్యేకాధికారి (ఎంపిడిఓ )సోమలింగం పాల్గొన్నారు..మండల కేంద్రంలో కావాల్సిన అభివృద్ధి పనులు, రావాల్సిన నిధులు,పలు అంశాలపై గ్రామ సభలో చర్చించారు. ముందుగా గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణాలకు రూ.30 లక్షల వరకు నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ నవీన్,మండల ప్రత్యేకాధికారి ఉమేష్ ను కోరారు.అలాగే ఎన్నో ఏళ్లుగా ప్రజలు కోరుకుంటున్న చౌడపూర్ నుంచి విఠలాపూర్ వరకు బి.టి రోడ్డుకై నిధులు మంజూరు చేయాలని ఈఈని కోరారు.పలు కాలనీల్లో త్రాగు నీరు,రోడ్లు, డ్రైనేజి తదితర అభివృద్ధికై నిధులు మంజూరు చేసి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ప్రజలు తెలిపారు.అంగన్వాడి కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలు కోరారు... ఈ కార్యక్రమంలో ఎంపిఓ రాజిరెడ్డి , ఉపసర్పంచ్ రాజు, వార్డు మెంబర్లు , ఆశ వర్కర్లు,మహిళా సంఘాలు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.



చౌడపూర్ గ్రామంలో గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

## ఏప్రిల్‌లో 5 శాతం రిబేట్‌తో పన్నులు చెల్లించండి

**డిప్యూటీ కమిషనర్ పిలుపు**



**జవహర్ నగర్,దమ్మాయిగూడ, ఏప్రిల్ 2. ప్రభాత వార్త:** కీసర సర్కిల్ పరిధిలోని ప్రజలకు ప్రాపర్టీ ట్యాక్స్‌పై విస్తృత అవగాహన కల్పించి, ఏప్రిల్ నెలలో నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత పేర్కొన్నారు. గురువారం దమ్మాయిగూడ వార్డ్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలని సూచించారు. ఇంటి పన్నుల వసూళ్లలో 100 శాతం ప్రగతి సాధించడమే లక్ష ౖంగా పనిచేయాలని తెలిపారు.ఏప్రిల్ నెలలో ఇంటి పన్నులు చెల్లించే వారికి 5 శాతం రిబేట్ కల్పిస్తున్నందున, ఈ అవకాశాన్ని ప్రజలకు చేరవేసే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్యపరిచి పన్నుల వసూళ్లు వేగవంతం చేయాలని అన్నారు. ఏఎంసీలు వెంకటేష్, శ్రవణ్, మధుసూదన్ రెడ్డి, నగేష్, రెవెన్యూ టాక్స్ ఇన్స్పెక్టర్లు, జూనియర్ అసిస్టెంట్లు, వార్డ్ అధికారులు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.